


**హూణకు వేశాయెరా......**

సీత, లతా చాలా రోజులతర్వాత సత్యన్నారాయణపురం రోడ్డుమీద కలుసుకున్నారు. సీత గర్భవతి అని తెలిసింది లతకు.

"నాకూ పాపాయి కావాలనే ఉంది సీతా! కానీ నా మొఖాన్న అంత అదృష్టం రాసిలేదు." దిగులుగా అంది లత.

"భలేదానివేలే! దానికంత దిగులెందుకు? మొదట్లో మా ఆయనకూడా ఇలాగే బాధపడ్డారు ఇప్పుడుచూడు. నా కప్పుడే ఎనిమిదో నెల."

"ఎలా సాధించగలిగారు?" ఆసక్తిగా అడిగింది లత.

"నల్లకుంట దగ్గర ఆశ్రమంలో స్వాములారి దగ్గర కె ళ్లేసరి!"

"అదేమిటి! నేనూ మావారూ కూడా ఆరునెలల పాటు ఆ స్వామి దగ్గర కెళ్ళాంకదా?" ఆశ్చర్యంగా అడిగింది లత.

"ఏడ్చినట్లుంది! నువ్వొక్కర్తివే వెళ్ళాలి!" చెప్పింది సీత చిరాకుగా.

" మీ పేరు ఏమిటి? "

" శ్రీదేవి "

ఊర్వశి కిసుక్కున నవ్వింది

ఎందుకలా నవ్వారు? శ్రీదేవికి కాస్త కోపం వచ్చింది

" శ్రీదేవి అనేసరికి ......... సినిమా హీరోయిన్ గుర్తుకొచ్చి"

శ్రీదేవి మాట్లాడలేదు. కానీ ఊర్వశిని పరీక్షగా చూసింది మిగల ముగ్గిన జామ పండు రంగులో సన్నగా పొడుగ్గావుంది వాయిల్ ఓరా జాకెట్టు చాల సామాన్యంగా కన్పిస్తోంది.

ఊర్వశి తన సీటు దగ్గరకి వెళ్ళి కూర్చుంది. భవానీదేవి శ్రీదేవికి ఏం చేయాలో చెప్పసాగింది శ్రీదేవి త్రైపు వర్కు చేయటంలో మునిగిపోయింది.

వారంరోజులు గడిచిపోయినా యి శ్రీధర్ రెండుమూడుసార్లు పలకరించాడు అదైనా ఆఫీసులో వున్నపుడు కాదు వెళ్ళిపోతున్నపుడూ ఒక సారి మార్కెట్‌లో కల్సినపుడూ మితభాషిలా అన్పిస్తాడు. అడిగినదానికి మాత్రమే జవాబిస్తాడు. కానీ ఒక పశ్న వేయడు. ఎక్కడ కన్పించినా పల్కరింపుగా చిన్నగా నవ్వుతాడు అంతే పరిచయాన్ని పెంచుకోవాలన్న ధ్యాస కన్పించదు అతనిలో

ఎందుకింత గర్వం అతనికి. యెం.కాం అనా! ఓసారి ఊర్వశితో ఈ మాట అంది శ్రీదేవి.

"మీరు భలేవారు శ్రీధర్‌కి గర్వమా పొరబడ్డారు అతనికి గర్వం అసలులేదు శ్రీదేవి వూరుకుండి పోయింది. కానీ లోలోపల అనుకుంది ఊర్వశికి అతనంటే అభిమానమా! లేకనేను అర్థం చేసుకోలేక పోయానా ఒకవేళ ఈ మాట ఆవిడ అతనితో చెపే అతను అపార్థం చేసుకోడుకదా! శ్రీదేవి యింక జాగ్రత్తగా మాట్లాడసాగింది. రోజులు గడిచిపోతున్నాయి.

**2**

ఒకరోజు శ్రీదేవి అర్థగంట ఆలస్యంగా ఆఫీసుకు వచ్చింది. ఎపుడూ నిశ్శబ్దంగా



